# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | మంగళవారం | 10.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం








## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు
- డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజు
- తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టం
- గతంలో ఒక పార్టీ తమ కుటుంబం కోసమే ఆలోచించింది
- కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నాది
- పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చింది
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీజీ'గా 'టీఎస్'
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి

2లో

### ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా

## తెలంగాణ తల్లి

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు.. మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

2లో



### తెలంగాణ గ్రూప్-2

## హాల్ టికెట్ల విడుదల

-15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు



హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం మిగతా 2లో...

## అదానీ,రేవంత్ భాయ్ భాయ్..



అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించిన బీఆర్ఎస్ నేతలు
అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!
బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు
పోలీసులను నిలదీసిన కేటీఆర్
కేటీఆర్ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న మిగతా 2లో...

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం
మూడేళ్ల పాటు కొనసాగనున్న సంజయ్

2లో



## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

మొదటిపేజీ తరువాయి

3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ, ప్రజాభూమి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారు. డిసెంబర్ 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తిగత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.

## మరింత ఆలస్యం కానున్న టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు

### - అభ్యర్థులకు తప్పని సుదీర్ఘ నిరీక్షణ

హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల ఫలితాలు, పోస్టుల భర్తీ ప్రక్రియను అవరోహణ క్రమం నిర్వహించాలని టీజీపీఎస్సీ బోర్డు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తొలుత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ జరిపారు. ఆ తర్వాత గ్రూప్-3 పరీక్షలు నవంబరు 17, 18 తేదీల్లో జరిగాయి. గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షల మాదిరిగాకాకుండా ఫలితాలను మాత్రం రివర్స్ విధానంలో విడుదల చేసేందుకు కమిషన్ సిద్ధం అవుతుంది. అంటే తొలుత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, అందులోని పోస్టులన్నీ భర్తీ చేశాక.. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి.. ఆ పోస్టులు కూడా పూర్తిగా భర్తీ చేపట్టాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది. బ్యాక్‌లాక్‌లకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్లు టీజీపీఎస్సీ చెబుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రీలింక్విష్‌మెంట్ విధానం అమల్లో లేనందున, మెరిట్ ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగానే ఉన్నత కేటగిరీ పోస్టుల తరువాత కింది కేటగిరీ పోస్టుల భర్తీ చేపట్టాలని. తద్వారా బ్యాక్‌లాగ్‌ను నివారించవచ్చని కమిషన్ భావిస్తోంది.ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరిలోగా వీటి ఫలితాలు ప్రకటించాలని, అనంతరం ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేసి, తుది ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మార్చి నాటికి గ్రూప్ 1 నియామక ప్రక్రియ ముగించి, వెనువెంటనే గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు రానున్నాయి. గ్రూప్ 3లో 1388 పోస్టుల భర్తీ కోసం మూల్యాంకన ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. మొత్తంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి గ్రూప్స్ 1, 2, 3 పోస్టుల నియామకాలన్నీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం

### - డీలక్స్ బస్సును ఢీకొట్టిన లారీ
### - ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి

చౌటుప్పల్, ప్రజాభూమి

హైదరాబాద్-విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. నల్గొండ నుంచి హైదరాబాద్ వెళుతున్న డీలక్స్ బస్సు.. ముందు వెళుతున్న ఓ లారీని ఢీకొట్టింది. దీంతో ప్రమాదం చోటు చేసుకుంది. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సు డ్రైవర్ మృతదేహం క్యాబిన్‌లో ఇరుక్కుపోయింది. దీంతో క్రేన్ సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొందరిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిచింది.

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు.గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు. యావత్ తెలంగాణ మొత్తం పండగ చేసుకునే పర్వదినం డిసెంబర్ 9గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి మొదటి ఏడాదిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుందని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం సమయంలో తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశారని, నేడు మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకులు కుటుంబం గురించి ఆలోచించారే కానీ యావత్ తెలంగాణ గర్వించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచనకు నోచుకోలేదంటూ బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను తెలంగాణ తల్లిని చూసిన సమయంలో తన తల్లిని చూసిన భావన కలిగిందని, అదే భావన యావత్ తెలంగాణ కలిగే విధంగా తెలంగాణ తల్లిని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఎందరో కవులు, కళాకారులు, రచయితలు వారి పాటలతో యావత్ తెలంగాణ యువతను చైతన్యపరిచి ఉద్యమం వైపు సాగించడంతోనే తెలంగాణ సాధ్యమైందని సీఎం అన్నారు. తెలంగాణ కోసం గొప్ప కవులు, కళాకారులు కృషి చేశారని, వారిని సన్మానించుకోవడం సత్కరించుకోవడం మన బాధ్యతగా సీఎం పేర్కొన్నారు.వారిలో గూడా అంజయ్య, గద్దరన్న, బండి యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, యాదగిరి రావులకు ఫ్యూచర్స్ సిటీలో 300 గజాల స్థలము, ప్రభుత్వం నుండి కోటి రూపాయల ఆర్థిక సాయం, తామర పత్రాన్ని కూడా అందజేస్తున్నట్లు సీఎం బహిరంగ సభ సాక్షిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ డ్రోన్ షో ద్వారా ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేయడం విశేషం. ప్రజా పాలన ముగింపు ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# ప్రజల ఆకాంక్షలకు ప్రతి రూపంగా తెలంగాణ తల్లి

హైదరాబాద్, ప్రజాభూమి

డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు.

తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందిం చాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరిం చారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు.

అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# అదానీ,రేవంత్ భాయ్ భాయ్..





మొదటిపేజీ తరువాయి

టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పం దాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

# వేములవాడ పట్టణంలో యదేచ్ఛగా పుట్‌పాత్‌ల ఆక్రమణ

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాదచారులు, ప్రయాణికులు
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న పాదచారులు, ప్రయాణికులు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో పుట్ పాత్ ల ఆక్రమణ యదేచ్ఛగా కొనసాగుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పాదచారులతో పాటు అటుగా వెళ్ళే ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలనే ఉద్దేశంతో కోరుట్ల బస్టాండ్ వద్ద కోట్లాది రూపాయలు వెచ్చించి కొద్దిరోజుల క్రితం మున్సిపల్ ఆధ్వర్యంలో పుట్ పాత్ లను నిర్మించారు. అయితే ఈ ప్రాంతంలోని కొంతమంది దుకాణా దారులు, తోపుడుబండ్ల నిర్వాహకులు, ఇతర వాణిజ్య, వర్తక వ్యాపార సముదాయాల వారు ప్రభుత్వం నిర్మించిన పుట్ పాత్ లను ఇష్టారీతిన ఆక్రమించుకొని యదేచ్ఛగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. దీంతో ఓవైపు ప్రభుత్వ ఆశయం నీరు గారడమే కాకుండా మరోవైపు పాదచారులకు, వాహనదారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోనే అటు కోరుట్ల, చందుర్తి రుద్రంగి మండలాల వైపు, ఇటు మల్లారం, మామిడిపల్లి, బావుసాయిపేట, కోనరావుపేట, మరిమడ్ల, సిరికొండ వైపు ప్రయాణించే వందలాది మంది ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూస్తారు. ఈ క్రమంలో కనీసం వారు నిలబడేందుకు స్థలం లేక ప్రధాన రహదారిపైనే ప్రమాదకర పరిస్థితిలో నిలబడే దుస్థితి నెలకొంది. దీనికి తోడు పాదచారులు నడిచి వెళ్లేందుకు కనీసం కొంతైనా స్థలం లేకపోవడంతో ప్రధాన రహదారి పైనే నడుచుకుంటూ వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినప్పటికీ కనీస మానవతా దృక్పథం లేకుండా అక్కడి వ్యాపారులు వ్యవహరిస్తున్న తీరు అందరిని నివ్వెరపోయేలా చేస్తుంది. వీరి నిర్వాకంతో ఓ వైపు పాదచారులకు, మరోవైపు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో వారు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన పుట్ పాత్ ల ఆక్రమణ యదేచ్ఛగా కొనసాగుతున్నప్పటికి సంబంధిత శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని, అధికారుల కనుసన్నల్లోనే ఇదంతా 'మామూలు' గానే కొనసాగుతుందని చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పుట్ పాత్ ల ఆక్రమణను నివారించాలని కోరుతున్నారు.

# ఆకలిగా ఉన్నవారి కడుపు నింపుదాం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో 169వ రోజు అన్నదానం దక్షణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 169వ రోజు సందర్భంగా శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్వాయ్ మౌర్య, గార్ల సహకారాలతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 25మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సభ్యులు ఎద్దండి రాజు అన్నారు, అనంతరం వారు మాట్లాడు తూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు మీ వంతు సహయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదిం చాల్సిందిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తోట రాజేష్, తదితరులు పాల్గొన్నారు,



## వేములవాడ రహదారిపై రోడ్డుప్రమాదం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం అనుపురం రహదారిపై కరీంనగర్ నుంచి వస్తున్న రెండు బైక్లు అదుపు తప్పాయి. సిరిసిల్ల డిపో %=ఇజ% బస్సు వారిని తప్పించే క్రమంలో అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈప్రమాదంలో కరీంనగర్ నుంచి వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుని కాలికి గాయమైనట్టు తెలుస్తోంది.

## తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడం దుర్మార్గం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని జడ్పీటీసీ మేకల రవి అన్నారు. వేములవాడ మండలం సంకపల్లి గ్రామంలో తెలంగాణ విజయ్ దివాస్ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో మరియు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన సోమవారం అలుగునూర్ చౌరస్తా లో కేక్ కట్ చేసి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం మండలాధ్యక్షుడు మోరేపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియా గాంధీ చొరవతో సాధ్యమైందన్నారు ఆమె జన్మదినాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, పొలు రాము,రమేష్,శ్రీనివాస్ రావు,కాల్వ మల్లేశం, ఎమ్ డి సమద్, కంది అశోక్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ఎక్స్‌రోడ్ నందు గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్ ఆధ్వ ర్యంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన





వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంత రం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అనువాదం సాహిత్య సాంస్కృతిక వారధి

- అనువాదమే వృత్తిగా ఎన్నో అవకాశాలు. కేంద్ర సాహిత్య అనువాద పురస్కార గ్రహీత వారాల ఆనంద్




ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

భాష,భావాల సమాహారమే అనువాదమని,ఇతర భాషల విలువలను, సంస్కృతిని, రచన తత్వాన్ని మరో భాషలో కి తీసుకురావడం లక్ష్యంగా అనువాదం సాగుతుందని, అనువాదం ఒక వృత్తిగా కూడా మారిందని, దీని ద్వారా ఎన్నో అవకాశాలు ఉన్నాయని, కేంద్ర సాహిత్య అనువాద పురస్కార గ్రహీత వారాల ఆనంద్ అన్నారు. కరీంనగర్ జిల్లాలోని SRR ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఆచార్య



కల్వకుంట రామకృష్ణ అధ్యక్షతన తెలుగు అనువాద పద్ధతులపై ఒకరోజు కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన వారాల ఆనంద్ విద్యార్థులకు తెలుగు అనువాదంలోని మెలకువలను తెలియజేశారు. ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సాహిత్యాన్ని తమ జీవితంలో భాగంగా చేసుకొని పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని రూపొందించు కోవాల న్నారు. తెలుగు విభాగాధిపతి డా.బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ అనువాదాలు చేసే వారు మాతృభాషా సాహిత్యాలను బాగా అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటానమస్ కోఆర్డి నేటర్ వంగల శ్రీనివాస్, అధ్యాపకులు బూర్ల వేంకటే శ్వర్లు, డా. డి ప్రకాశ్, డా.ఆర్ శ్రీనివాస్, మెట్టు వెంకటే శ్వర్లు, డా. పాత అశోక్, డా. పి. చైతన్య, డా. పి. అనిల్ కుమార్, పి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 208 దరఖాస్తులు

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వెల్లు వెత్తాయి. 208 మంది అర్జీదారులు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తులు సమ ర్పించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించి పరిష్కారం కోసం సంబం ధిత అధికారులకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ పరి ష్కారం కోసం బదిలీ చేసిన దరఖాస్తులను అధికారులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి



ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారు లు పాల్గొన్నారు.

# కొచ్చికి వెళ్తున్న విమానం...

- చెన్నైలో ల్యాండింగ్

న్యూఢిల్లీ, ప్రజాభూమి

100 మంది ప్రయాణికులతో కేరళలోని కొచ్చి బయల్దేరిన ఓ ప్రైవేట్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని చెన్నైలో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులు, సిబ్బంది సహా మొత్తం 117 మందితో ఓ ప్రైవేట్ విమానం సోమవారం చెన్నై నుంచి కొచ్చి బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలట్ ముందు జాగ్రత్త చర్యగా విమానాన్ని తిరిగి చెన్నైకి మళ్లించారు. అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. అందులోని ప్రయాణికులు, సిబ్బంది సేఫ్‌గానే ఉన్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.

# రాజన్న సన్నిధిలో సెల్ఫీల సందడి



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో భక్తులు ఇష్టా ను సారంగా సెల్ఫీలు దిగుతూ దర్శనమిస్తున్నారు. మరికొందరైతే ఏకంగా రీల్స్ తీసే ప్రయత్నం సైతం చేస్తున్నారు. దీనిపై ఆలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మరికొందరు భక్తులు మండిపడుతున్నారు. రాజన్న ఆలయ అంతరాలయంలోకి సైతం భక్తులు ఫోన్లు తీసుకురావడంపై ఆలయ అధికారుల పర్యవేక్షణా లోపం కనిపిస్తోంది.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల సెస్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు రైతులు విద్యుత్ సమస్యలను పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సెస్ పరిధిలో ఆయా గ్రామాలలో విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయం వచ్చి విన్నవించుకుంటే వాటి సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి,ఏఈ విశ్వతేజ, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వినియోగదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

మండలం కేంద్రంలో యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతు 4 కోట్ల ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందించారని ఆనాడు పేద ప్రజల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారితనం పారదర్శకత ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని 2005 లో తీసుకొచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునీల్, కొలుపుల రవి, కళ్లెం మల్లారెడ్డి, మాతంగి అనిల్, కాంతల అంజి రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, వేదిరే విజేందర్,నక్క అంజయ్య, న్యాత శ్రీనివాస్,బొజ్జ తిరుపతి,దేశరాజ్ అనిల్,రాపోలు నవీన్, పెంకర్ల ప్రశాంత్,నక్క తిరుపతి, దేశరాజ్ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఉచిత పశు వైద్య శిబిరం



(ప్రజాభూమి బెజ్జంకి)

కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో సోమవారం బెజ్జంకిలోని పశు వైద్యశాలలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు.పశువులకు గర్భకోశ వ్యాధులు మరియు నట్టల మందులు,నిర్ధారణ చికిత్సలు పశువులకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండలం పాలకేంద్ర ప్రెసిడెంట్ ఎలిగే సతీష్,పాలకవర్గం సభ్యులు,డైరీ డాక్టర్ఏడి ప్రేమ్ కుమార్ సార్,పశువైద్య సహాయకులు రాజు,బాలయ్య రైతులు బాలేందర్ పాలకేంద్ర కార్యదర్శి,టెస్టర్ బండారి రాములు సీత లక్ష్మణ్,రైతులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్

### - సర్పంచుల అరెస్ట్




(ప్రజా భూమి-బెజ్జంకి)

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ లు చలో హైదరాబాద్ తలపెట్టిన నేపథ్యంలో మండలంలోని మాజీ సర్పంచ్లను పోలీసులు అదుపులోకి తీసుకొని బెజ్జంకి పోలీస్ స్టేషన్ లకు తరలించారు.సోమవారం తెల్లవారుజాము నుండి మండల వ్యాప్తంగా మాజీ సర్పంచ్లను పోలీసులు ఇండ్ల వద్దనే అరెస్టు చేసి ఠాణాలకు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న తమకు చెల్లించాల్సిన బిల్లులు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తమ బిల్లులు అందించాలని డిమాండ్ చేస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బిల్లులు మంజూరు చేసే వరకు తమ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.అన్నాడి సత్యనారాయణ రెడ్డి,చింతలపల్లి సంజీవరెడ్డి, రాగుల మొండయ్యా,పెంటమీది శ్రీనివాస్,జెల్లా ఐలయ్య,టేకు తిరుపతి, కర్రావుల సరోజన మల్లేశం,తిరుపతి రెడ్డి, అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




(ప్రజాభూమి, బెజ్జంకి)

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత, రాజ్యసభ సభ్యురాలు, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు, బలిదానాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తామని, 2004లో కరీంనగర్ బహిరంగ సభలో సోనియా గాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్ర ఏర్పాటుకు 2009లో అప్పటి కేంద్ర హెూం మంత్రి చిదంబరం ప్రకటన చేశారని, ప్రజల కలలు నెరవేర్చడమే కాకుండా 2014లో రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరంగా పాటుపడే గాంధీ కుటుంబ వారసత్వం నుండి ప్రజల మన్నులు పొంది నేడు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. గుగ్గిళ్ళ పోతారం గ్రామాల్లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను గతంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి, బిఆర్ఎస్ ప్రభుత్వ పాపమే అని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు రుణమాఫీ చర్చకు సిద్ధమని చెప్పి బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల కోసం ప్రజలను మోసం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి పల్లి రాజు, జెల్ల ప్రభాకర్, మధుసూదన్ రెడ్డి లింగాల శ్రీనివాస్, చెన్నారెడ్డి, గూడేలి శ్రీకాంత్,కొంకటి రాములు,ఐలేని శ్రీనివాస్ రెడ్డి, బండి పెల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో పేలుడు ముగ్గురు మృతి

కోల్కతా,ప్రజాభూమి

ఒక ఇంట్లో పేలుడు సంభవించింది.పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆ ఇంట్లో బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి ఖయర్తాలా ప్రాంతంలోని ఒక ఇంట్లో దేశీయ బాంబులు పేలాయి. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. రాత్రి వేళ పేలుడు శబ్దం విని స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా పలువురు గాయపడినట్లు తెలిపారు. మృతులను మామున్ మొల్లా, సకీరుల్ సర్కార్, ముస్తాకిన్ షేక్గా గుర్తించినట్లు చెప్పారు. మామున్ మొల్లా ఇంట్లో దేశీయ బాంబులు తయారు చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాంబులు పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు భావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిమ్మాపూర్ మండలంలో సర్పంచ్ల ముందస్తు అరెస్ట్

### - ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల నిర్వహిస్తాం

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సవత్సరాల కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు సోమవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునిచ్చి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎస్ సి, ఎస్ టీ తాజా మాజీ సర్పంచులు జిల్లా ఆధ్యకుడు మెడి అంజయ్య మరియు నస్తులపూర్ సర్పంచ్ రావుల రమేష్,నేదునూరి సర్పంచ్ వడ్లూరు శంకర్, మల్లాపూర్ సర్పంచ్ మామిడి సతీష్ ను సోమవారం రోజున అక్రమంగా అరెస్టు చేసి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తున్నది అని మెడి అంజయ్య తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం టీ ఎస్ ను టీ జీ గా మార్చడానికి 2700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది కానీ కేవలం 1300 కోట్లు ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య,గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు - మనబడి, పల్లెప్రగతి, గ్రామపంచాయతీల భవన నిర్మాణాలు,మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ప్రజలతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగింది. ప్రభుత్వం నుంచి నిధులు సరైన సమయంలో అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వలన సరైన సమయంలో బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారని అన్నారు.. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి పది నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందగా 12,769 గ్రామపంచాయతీల సర్పంచుల యొక్క బాధలు వర్ణనాతీతం.పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు హరితహారం అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలకు నీరు పోసే నాధుడు లేక మొక్కలు విలవిలలాడుతున్నాయి. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల ప్రధాన డిమాండ్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు మొత్తం వెంటనే చెల్లించాలి.బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకుని మరియు విధి నిర్వహణలో మరణించిన సర్పంచ్ కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలి.గ్రామాలలో ప్రస్తుతం సర్పంచులు లేనందున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కమిటీలలో మాజీ సర్పంచులకు స్థానం కల్పించాలి.గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సర్పంచులు చేసిన అప్పులు తీర్చలేక వ్యక్తిగత ఆస్తులు అమ్ముకొని అవస్థలు పడుతున్న మాజీ సర్పంచులను వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డిసెంబర్ 2024 నెల చివరి వరకు బిల్లులు చెల్లించకపోతే డిసెంబర్ నెలలో నిరాహార దీక్షకు సైతం వెనకాడమని తెలిపారు.

# అక్రమంగా ఇండ్ల మధ్యలో వేస్తున్న సెల్ టవర్ నిలిపివేయాలి

### - సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో గత 20 రోజుల క్రితం నుండి స్థానిక ప్రజలకు చెప్పకుండా జెసిబి లతో గోతులు తీసి నిర్మాణాలు మొదలు పెట్టినారు చుట్టుపక్కల ఇళ్లవారు ఇది ఏంటి అని అడగగా మొదటగా ఇల్లు నిర్మాణం అన్నారు తర్వాత ట్యాంక్ నిర్మాణం అన్నారు వారికి అనుమానం వచ్చి తెలుసుకోగా సెల్ టవర్ అని తెలవడం జరిగింది. దీన్ని తెలుసుకున్న స్థానిక ప్రజలు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేయడం జరిగింది పనులు నిలిపివేయాలని కాంట్రాక్టరు కోరగా టవర్ నిర్మాణ కాంట్రాక్టర్ వీళ్లను భయభ్రాంతులకు గురి చేసుకుంటూ పనులు కానిస్తున్నాడు అయినప్పటికీ స్థానికులు ఇళ్ల మధ్యలో టవర్ వద్దని 20 రోజుల నుంచి గగ్గోలు పెట్టుకుంటున్నారు అధికారులకు కూడా తెలియజేయడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు ప్రజావాణిలో కలెక్టర్ కూడా ఇవ్వడం జరిగింది ఆ యొక్క టవర్ ఎయిర్ టెల్ కంపెనీకి చెందినదిగా తెలుసుకోవడం జరిగింది సదరు కాంట్రాక్టర్ వీళ్లపైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు మీమే పోలీసు వాళ్ళమంటూ వీళ్లకు ఫోన్లు చేసుకుంటూ స్టేషన్కు రాగలరని వీళ్ళపై ఒత్తిడి తెస్తున్నాడు ఇలా చెప్పకుండా నిర్మాణాలు చేపట్టి పోలీసులమని బెదిరించుకుంటూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి టవర్ ను నిర్మించాలని చూస్తున్న కాంట్రాక్టర్ దాని యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అక్కడ ఇండ్లను అనుకొని వెలుస్తునటువంటి టవర్ ను దూర ప్రాంతానికి తరలించాల్సిందిగా అడిషనల్ కలెక్టర్ ను కోరడం జరిగింది టవర్ నిర్మాణం జరిగితే రేడియేషన్ వల్ల పిల్లలకు తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది గతంలో పర్లపల్లి గ్రామంలో ఫ్లోరైడ్ బాధితులు ఎక్కువగా ఉండే ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో మళ్లీ ఈ టవర్ పుట్టబోయే పిల్లలకు శాపంగా మారుతుందని సీ పీ ఐ మండల కార్యదర్శి తిరుపతి ఆరోపించారు కావున బెదిరింపులకు గురి చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేయాలని లేని పక్షంలో సిపిఐ పక్షాన న్యాయం జరిగేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ గ్రామస్తులు ఏలవేణి పద్మ పిట్టల వరలక్ష్మి నీలం స్వరూప కొండాపూర్ శ్రీనివాస్ చందా ప్రశాంత్ నిరుమల్ల శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు..

# పడకేసిన "పశు వైద్యశాల"

### - పొంతనలేని సమాధానం చెబుతున్న అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్



ఆదివారం రోజున ప్రభుత్వ పశు వైద్యుల నిర్లక్ష్యం వల్ల ముస్తాబాద్ కు చెందిన బొమ్మెల ఎల్లారెడ్డి అనే పాడిరైతుకు చెందిన గర్భంతో ఉన్న ఆవు నిన్న మరణించడం జరిగింది. ఆ రైతు ఆవును ప్రభుత్వ పశు వైద్యశాల దగ్గరకు తీసుకువచ్చి నిరసన చేపట్టారు.ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్న రైతులందరూ అక్కడికి చేరుకున్నారు.బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి వచ్చి రైతుల పక్షాన సంబంధిత డాక్టర్ ని వివరణ అడిగితే పొంతన లేని సమాధానం చెప్పడంతో వైద్యుల నిర్లక్ష్యం విషయమై సంబంధిత పశువైద్య జిల్లా అధికారి జేడీ కి ఫోన్ చేసి శీలం స్వామి మాట్లాడగా ముస్తాబాద్ పశు వైద్యశాల దగ్గర జరుగుతున్న అవినీతి, ప్రైవేట్ వ్యక్తుల వైద్యము హాస్పిటల్లో ఉన్నటువంటి మందులు పక్కదారి పడుతున్నటువంటి విధానం, హాస్పిటల్ కు ఏ



మందులు వస్తున్నాయో ఏ మందులు పోతున్నాయో కూడా సంబంధిత డాక్టర్ కి అవగాహన లేకుండా ప్రైవేటు వ్యక్తులు పెత్తనం చెలాయిస్తున్నటువంటి విధానాన్ని పూర్తిగా వివరించారు.అలానే చనిపోయిన ఆవుకి సంబంధించిన రైతు ఎల్లారెడ్డికి న్యాయం చేసి రైతుకు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారుఅలానే వైద్యశాలలో పర్మినెంట్ ప్రభుత్వ వైద్యుడిని నియమించాలని, ఆ మండల వైద్యుడు మండల కేంద్రంలోనే ఉండాలని కోరడం జరిగింది. అలాగే మండల కేంద్రంలో పశుపోషణ చేసే రైతులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలని తద్వారా రైతుల సమస్యలన్నీ విని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన కోరారు.జేడి కూడా ఇక్కడ జరిగిన అవినీతిపై దర్యాప్తు జరిపిస్తామని అన్ని విషయాలలో రైతులకు అండగా ఉంటామని, రైతుల డిమాండ్లకు తగ్గట్టుగా భవిష్యత్తులో ప్రణాళిక రచిస్తామని వారు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించడం జరిగింది.జేడి మాట ప్రకారం న్యాయం జరుగుటకు వ్రాత పూర్వకంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు బొమ్మల ఎల్లారెడ్డి, మెంగని మహేందర్, కనమేని లింగారెడ్డి, దావిరెడ్డి రాజిరెడ్డి, ఈర్ల కనకయ్య, బాల్ రెడ్డి, దేవేందర్, లక్ష్మణ్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టంగ్స్టన్ మైనింగ్కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

మధురై, ప్రజాభూమి

తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో టంగ్స్టన్ మైనింగ్కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. వాటర్ రిసోర్స్ మినిస్టర్ దురై మురుగన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ప్రవేశపెట్టారు. కేంద్ర సర్కారును ఈ తీర్మానం తీవ్రంగా విమర్శించింది. తమిళనాడు అభ్యంతరాలను లెక్క చేయకుండా కేంద్రం మధురైలో టంగ్స్టన్ మైనింగ్కు అను మతులు ఇచ్చిందని మండి పడింది .అసెంబ్లీలో తీర్మానా నికి ఆమోదం లభించడానికి ముందు దీనిపై తీవ్ర వాదోప వాదాలు జరిగాయి. చివరకు ఆ తీర్మానానికి సభ ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వం మధురై నగరంలోని టంగ్ స్టన్ గనులను తవ్వడానికి వేదాంత గ్రూప్కు అనుమతి ఇచ్చింది. దీనిపై అక్కడి ఆరిట్టపట్టి వాసులు ఆందోళనకు దిగారు. మైనింగ్ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. దాంతో రాష్ట్ర సర్కారు మైనింగ్కు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.

# వైభవంగా ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

## - ఘనంగా తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన సంవత్సర కాల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అలాగే తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పదేండ్ల విధ్వంస నిర్బంధ దొర గడీల పాలనను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీకి, ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ముస్తాబాద్ మండల ప్రజలకు పాదాభివందనాలు తెలియచేసారు. గత పది సంవత్సరాలుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నన్ను నా అనుచరులను నాయకులను ఎన్ని ప్రలోభాలకు గురి పెట్టిన ఎన్నో బెదిరింపులకు గురి చేసిన అదరకుండా బెదరకుండా నాతో కలిసి ఉన్న నా కాంగ్రెస్ పార్టీ సైనికులకు పాదాభివందనాలు అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో





ఓడిపోతున్నాను అని తెలిసి వారానికి రెండు రోజులు ఉంటాను అంటూ బతిమాలి ఓట్లు వేయించుకున్న దొర ఇప్పుడు ఎక్కడ? అదే సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఎన్నిసార్లు ఓడిపోయినా కూడా ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పదేళ్ల విధ్వంస పాలన ఈ సంవత్సర కాలంలో సరి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు నెలల కాలం పాటు ఎలక్షన్ కోడ్ ఉన్న కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఒకదాని వెంట ఒకటి 6 గారంటీలను నెరవేరుస్తూమని అన్నారు. అయినా కూడా ప్రజలు ప్రతిపక్ష హోదా ఇస్తే బావ బామ్మర్దులు ఆ బాధ్యతను మరిచి ఇష్టారీతిన ప్రవర్తించడం తెలంగాణ సమాజం గమనిస్తుందని, ఇంకా రాబోయే పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీదే అధికారం ఉంటుందని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి - అవకాశమిస్తే చట్ట సభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తా

## - మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
## - బాన్సువాడలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం

ప్రజాభూమి ప్రతినిధి,బాన్సువాడ:

ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... సోమవారం బాన్సు వాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలసి ప్రచారం నిర్వహించారు...రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీమెజారిటీ తో గెలిపించాలని కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని. విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని.. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్





ను అందజేస్తున్నామని వెల్లడించారు .. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి.. తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు...రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పోటీ పరీక్షల ఆశావాహులకు వీఎన్ఆర్ ఫౌండేషన్ చేయూతను ఇస్తుందని గుర్తు చేశారు.. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో ఫంక్షన్ హల్ లో నెల రోజుల పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని.. పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని.. వారి అభ్యర్తన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు.

భారత అంతర్గత వ్యవహారాల్లో

# విదేశీ సంస్థల ప్రమేయం

## - కశ్మీర్‌ను ప్రవ్యతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు
## - జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు
## - కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

న్యూఢిల్లీ,ప్రజాభూమి

కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది. ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్‌ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, ఇది గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో పౌరసేవలు మరింత సులభతరం

## - సరికొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి
## - యాప్ ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ

హైదరాబాద్,ప్రజాభూమి

తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశల వారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

న్యూఢిల్లీ, ప్రజాభూమి

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

# బెజ్జంకి పోలీసుల తనిఖీలు

## - పత్రాలు లేని వాహనాలపై జరిమానాలు



(ప్రజాభూమి బెజ్జంకి)

మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టామని బెజ్జంకి ఎస్ఐ జె కృష్ణారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సులు, సంబంధిత పత్రాలు లేని వాహనాలను నిలిపివేసి పరిశీలించారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీలు, ఇతర వాహనాలపై జరిమానాలు విధించడం ద్వారా నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠినంగా వ్యవహరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ప్రజల భద్రత కోసం నిబంధనలను పాటించాల్సిన అవసరంపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఎస్ఐ తెలిపారు.

# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

## - పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



హైదరాబాద్, (ప్రజాభూమి

తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%ా% టీజీ బాగుందని వెల్లడించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

# చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

## - తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
## - చెన్నమనేనికి రూ.30 లక్షల జరిమానా విధింపు

హైదరాబాద్,ప్రజాభూమి

వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది. చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు.

2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచిపెట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది. దీంతో రమేశ్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే విధించింది. స్టే అమల్లో ఉండగానే 2014, 2018 ఎన్నికల్లో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

ప్రజాభూమి

## స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

- రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు
- ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్ట కరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

## అన్ని విషయాల్లో ప్రభుత్వం విఫలమయింది

- కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి
- మహిళా లోకమంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతుంది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,ప్రజాభూమి

ఓవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మరోవైపు, తెలంగాణ తల్లుల వంటి ఆశా వర్కర్లను అరెస్ట్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రూ. 18 వేలు జీతం ఇవ్వాలని ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపిందని విమర్శించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పెద్దలు చేపట్టిన పనులకు రూ. వేల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారని... చిన్నచిన్న పనులు చేసిన సర్పంచ్ లకు మాత్రం బిల్లులు చెల్లించడం లేదని రాజేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల మంది సర్పంచ్ లు ఆందోళన చేస్తున్నారని, వారి గోడును పట్టించుకునే వారే లేరని అన్నారు. అన్ని విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టారు.గ్రామాల్లో స్ట్రీట్ లైట్లకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. మహిళా లోకమంతా ఏకమై కాంగ్రెస్ ను గద్దె దించుతుందని చెప్పారు.

## సమావేశాలు సజావుగా జరగకుండా పాలకపక్షం కుట్ర

- కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణకు అనుకూలంగా ప్రకటన
- మేం ఏ దుస్తులు వేసుకోవాలో స్పీకర్ చెబుతారా?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి



హైదరాబాద్,ప్రజాభూమి

తాము అదానీ-రేవంత్ రెడ్డి ఉన్న టీ-షర్ట్ వేసుకెళితే తప్పేమిటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగకుండా పాలకపక్షం కుట్ర పన్నిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలను సభకు రాకుండా చేయాలని కుట్ర చేసిందన్నారు. అందుకే తమను అసెంబ్లీ బయటే అడ్డగించారన్నారు. ఇదివరకు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. మేం ఏ దుస్తులు వేసుకోవాలో స్పీకర్ చెబుతారా? అని నిలదీశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిత్యం అదానీ మీదే మాట్లాడుతున్నారని... ఇక్కడేమో రేవంత్-అదానీ గురించి మాట్లాడవద్దని అంటారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ కూడా అదానీ-మోదీ ఉన్న టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్లారని గుర్తు చేశారు. మరి తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. తాము రాహుల్ గాంధీనే అనుసరించామని తెలిపారు. అసెంబ్లీని రేవంత్ రెడ్డి నడుపుతున్నారా? స్పీకర్, చైర్మన్ నడుపుతున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష వల్లనే డిసెంబర్ 9న తెలంగాణకు అనుకూలంగా ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఈ విషయం కోదండరాంకు కూడా తెలుసని వెల్లడించారు. తెలంగాణను అదానీకి దోచిపెట్టే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ, లగచర్లలో పరిశ్రమలు అదానీ కోసమే అన్నారు.

# సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే

- తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ప్రజాభూమి

సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అఫ్లికెటెడ్ తప్పు.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం' అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు.'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

# కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు

- రాయితీలు ఎందుకు ఇవ్వాలని దెప్పి పొడుపు
- దాని బదులు అమెరికాలె చేరాలని సూచన



వాషింగ్టన్,ప్రజాభూమి

అధికారం చేపట్టడానికి మరికొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలైతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి. ఈసందర్భంగా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారుల గురించి ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టుకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక పరిస్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిస్తానని వ్యాఖ్యానించారు. డ్రీమర్ ఇమిగ్రెంట్స్' విషయంలో ఓ ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకొనే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. ఇక, తాను అధికారంలోకి వచ్చిన తొలి రోజే క్యాపిటల్ భవనంపై దాడి కేసును ఎదుర్కొంటున్న 900 మందికి క్షమాభిక్ష పెడతానని ట్రంప్ సూచన ప్రాయంగా వెల్లడించారు. అంతకుముందు 2020లో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత.. 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందని సమాధానమిచ్చారు.

## ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం

- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11సీట్లు కూడా రావు
- హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ,ప్రజాభూమి

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఇప్పుడొచ్చిన 11 సీట్లు కూడా రావని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం విజయవాడలోని సబ్‌జైల్‌ను పరిశీలించారు. అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి రావడం జరిగిందని, మౌలిక వసతులపై ఆరా తీశామని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. జైలుఅధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని త్వరలో చర్యలు తీసుకుంటానమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తప్పులు బయటపడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి తన స్థాయి.. వయసును మరిచిపోయి నోటికొచ్చినట్లు చిల్లరగా మాట్లాడుతున్నారని.. ఇది మంచి పద్ధతి కాదని.. ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామని అన్నారు. విజయసాయి ఎన్ని రకాలుగా సీఎం చంద్రబాబును తిట్టినా.. బురద జల్లినా.. పవన్ కల్యాణ్‌కు.. తమకు మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నించినా.. ఏం చేసినా.. 'నిన్ను మాత్రం వదిలిపెట్టేదిలేదని' హోంమంత్రి హెచ్చరించారు. విజయసాయి రెడ్డి ఎంతమంది వద్దకు వెళ్లి ఎన్ని రకాలుగా మాట్లాడినా, తన గురించి విమర్శలు చేసినా ఏం భయపడేదిలేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.



వైఎస్సార్‌సీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ప్రజల సొమ్ము తిన్నారని, ఆస్తులు కొల్లగొట్టారని.. ఈ అంశాలపై విచారణ జరుగుతోందని అన్నారు. ఏ తప్పు చేయకపోతే విజయసాయి రెడ్డికి భయమెందుకు.. ధైర్యంగా ముందుకొచ్చి విచారణ చేసుకోమని చెప్పాలన్నారు. అవన్నీ వదిలేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అనిత మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని.. అవన్నీ వదిలేసి టాపిక్‌ను డైవర్టు చేసే విధంగా మీడియా ముందు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదే విధంగా వైఎస్సార్‌సీపీ నేతలు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా రావని హోమంత్రి అనిత జోష్యం చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. నిందుతులను వదిలిపెట్టేదిలేదని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బోరుగడ్డ అనిల్‌కు పోలీస్ స్టేషన్‌లో రాచమర్యాదలపై ఓ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకున్నామని హోంమంత్రి తెలిపారు.

## శ్రీశైలం వద్ద యువతి ఆత్మహత్యాయత్నం

శ్రీశైలం, ప్రజాభూమి

శ్రీశైలం శిఖరేశ్వరం వద్ద ఓ యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికంగా ఉన్న గోడపై నుంచి ఓ యువతి నిన్న అడవిలోకి దూకింది. రాత్రంతా శిఖరేశ్వరం అడవిలోనే యువతి గడిపింది. సమాచారం అందుకున్న శ్రీశైలం పోలీసులు నిన్న రాత్రి నుంచి ఉదయం వరకు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం శిఖరేశ్వరం అడవిలో యువతిని పోలీసులు గుర్తించారు. అడవి నుంచి యువతిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. బాధిత యువతిని తెనాలి మండలం కొలకలూరుకు చెందిన వెన్నెలగా గుర్తించారు. అనంతరం వెన్నెల తల్లిదండ్రులకు శ్రీశైలం పోలీసులు సమాచారం అందించారు. యువతి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పవన్ కళ్యాణ్‌కు బెదిరింపులు..

- నేరుగా చంపేస్తామంటూ ఫోన్ కాల్స్
- ఫోన్ కాల్స్ రాకతో అప్రమత్తమైన పోలీసులు



అమరావతి,ప్రజాభూమి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడంతో, పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏకంగా పవన్ కళ్యాణ్ ను చంపేస్తామంటూ అగంతకుడు ఫోన్ చేయగా, పోలీసుల దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఇటీవల పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. ఆ పర్యటనలో అక్రమ రేషన్ దందాను వెలుగులోకి తెచ్చారు పవన్. కాకినాడ పోర్టుకు పర్యటన ఖరారు కాగానే, అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అప్పటివరకు కాకినాడ పోర్టు వ్యవహారం అంతగా వెలుగులోకి రానప్పటికీ, పవన్ పర్యటనతో కేంద్రం సైతం పోర్టుపై ప్రత్యేక నిఘా ఉంచింది. కాకినాడ పోర్టు వ్యవహారం పలు మలుపులు తిరుగుతూ, నిరంతరం వార్తలో నిలుస్తోంది. మొత్తం మీద కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న అక్రమ దందాను పవన్ కళ్యాణ్ వెలుగులోకి తీసుకురావడంతో సంచలనంగా మారింది. తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఏకంగా పవన్ కళ్యాణ్ ను చంపేస్తామని హెచ్చరిస్తూ అగంతకుడు ఫోన్ చేసినట్లు సమాచారం. అలాగే అసభ్య పదజాలంతో మెసేజ్ లు కూడా రావడంతో, డిప్యూటీ సీఎం పేషీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ విషయాన్ని ముందుగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన అధికారులు, అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు పాల్పడింది ఎవరు? బెదిరింపుల వెనుక కాకినాడ పోర్టు వ్యవహారం ఉందా లేక ఆకతాయి పనా? అనేది పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ కు భద్రత మరింత పట్టిష్టం చేయాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.




# పీసీబీకి మద్దతు ఇవ్వండి.!

**- భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ భారత్‌లో పాక్ ఐదుసార్లు పర్యటించింది**
**- పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది**

వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి న సమస్య ఇంకా అలాగే ఉంది. టీం ఇండియాను పాకిస్థాన్‌కు పంపడాన్ని బీసీసీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన సమస్య ఇంకా అలాగే ఉంది. టీం ఇండియాను పాకిస్థాన్‌కు పంపడాన్ని బీసీసీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్ కూడా హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించడం లేదు. దీనికి సంబంధించి నేడు పెద్ద నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. అయితే దీనికి ముందు పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ఓ ట్వీట్‌తో పీసీబీకి మద్దతు తెలియజేశాడు. పాకిస్థాన్ వెళ్లేందుకు టీమిండియాకు భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేస్తూ బీసీసీఐ ఐసీసీకి మెయిల్ రాసింది. ఈ విషయాన్ని ఐసీసీ పీసీబీకి తెలియజేసింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ప్రమాదంలో పడింది. BCCI హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలంటుంది. టీమ్ ఇండియా మ్యాచ్‌లను వేరే దేశంలో నిర్వహిం చాలనే చర్చ ఉంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇందుకు సిద్ధంగా లేదు. నివేదికల ప్రకారం.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యంపై ఈరోజు నిర్ణయం రావచ్చు. దీనికిముందు.. షాహిద్ అఫ్రిది X లో ఒక పోస్ట్ చేసాడు.. అందులో అత డు.. రాజకీయాలను క్రీడలతో పెనవేయడం ద్వారా బీసీసీఐ అంతర్జాతీయ క్రికెట్‌ను ప్రమాదకర స్థితిలోకి నెట్టింది. హైబ్రిడ్ మోడల్‌కు వ్యతిరేకంగా %PCB% వైఖరికి పూర్తిగా మద్దతు ఇవ్వండి.. ప్రత్యేకించి పాకిస్తాన్ (భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ) 26/11 తర్వాత ద్వైపాక్షిక వైట్-బాల్ సిరీస్‌తో సహా ఐదుసార్లు భారత్‌లో పర్యటించింది. ICC, దాని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సరైన నిర్ణయం తీసుకుని, నిష్పక్షపాతంగా ఉండా ల్సిన సమయం వచ్చింది. నివేదికలను విశ్వసిస్తే.. హైబ్రిడ్ మోడల్‌కు PCB అంగీ కరించ కపోతే.. ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను కోల్పోవాల్సివస్తుంది. ఇదే జరిగితే ఈ టోర్నీని దక్షిణాఫ్రికా లేదా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అంటే UAEలో ఆడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌కు భారీ నష్టం వాటిల్లుతుంది. ఈ టోర్నీ కోసం పాకిస్థాన్ కోట్లాది రూపాయలను వెచ్చించింది.

# భారత్‌కు వెళ్లి.. వారి సొంతగడ్డపైనే ఓడించాలి: షోయబ్ అక్తర్




పాకిస్థాన్ వేదికగా 2025 లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ పై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ఆ దేశంలో పర్యటించేది లేదని ఇప్పటికే బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించడానికి ససేమిరా అంటూ వచ్చిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు దిగి వచ్చింది. పాక్లో పర్యటించడానికి భారత్ నిరాకరిస్తున్న నేపథ్యంలో ఐసీసీ చెప్పినట్లే ఆ జట్టు మ్యాచ్లను తటస్థ వేదికలో నిర్వహించేలా హైబ్రిడ్ పద్ధతికి అంగీకరిస్తామని పీసీబీ తెలిపింది. ఈ విషయంలో పాక్ బోర్డు ఓ మెలిక పెట్టింది. భవిష్యత్తులో తమ జట్టు కూడా ఐసీసీ టోర్నీల కోసం భారత్ కు వెళ్లకూడదని నిర్ణయిస్తే.. ఆ మ్యాచ్లను తటస్థ వేదికల్లో నిర్వహించేలా తమకు హామీ ఇవ్వాలని పేర్కొంది. ఈ నిర్ణయాన్ని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్వ్య తిరేకించాడు. ఓ క్రీడా ఛానల్ మాట్లాడుతూ.. ఛాంపియన్స్ ట్రోఫీపై ఆసక్తికర వ్యాఖ్య చేశాడు. హైబ్రిడ్ మోడల్లో నిర్వహించే ఈ టోర్నీ రెవెన్యూలో అధిక వాటాను పీసీబీ డిమాండ్ చేయడాన్ని షోయబ్ అక్తర్ సమర్థించాడు. ఇది సరైన నిర్ణయమేనని పేర్కొన్నాడు. భవిష్యత్లో ఐసీసీ ఈవెంట్ల కోసం భారత్ కు వెళ్లకూడదన్న వైఖరిపై మాత్రం అభ్యంతరం వ్యక్తంచేశాడు. వారిని సొంతగడ్డపైనే ఓడించేలా పాక్ జట్టును నిర్మించాలని కోరాడు. మన దేశంలో నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీకి వారు రావడానికి ఇష్టపడకపోతే ఎక్కువ రెవెన్యూను పంచాలన్న పీసీబీ డిమాండ్ సహేతుకమే. దీనిని మనమందరం అర్థం చేసుకుంటాం అన్నారు. భవిష్యత్లో భారత్లో ఆడే విషయంలో మనం స్నేహ హస్తం చాచాలి.. అక్కడికి వెళ్లాలి.. భారత్ కు వెళ్లి.. వారిని సొంతగడ్డపైనే ఓడించాలన్నారు.

# డబ్ల్యూటీసీ టేబుల్లో టాప్‌లోకి సౌతాఫ్రికా

**- శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసిన సౌతాఫ్రికా**




వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల టేబుల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రీలంకను రెండు టెస్టుల సిరీస్ లో 2-0తో చిత్తు చేసిన సౌతాఫ్రికా ఒకేసారి టాప్ లోకి దూసుకెళ్లింది. ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టింది. ఈ సిరీస్ విజయంతో సౌతాఫ్రికా మరొక్క టెస్టులో గెలిస్తే చాలు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుతుంది. ఆస్ట్రేలియా చేతుల్లో టీమిండియా రెండో టెస్టులో ఓటమి.. ఇటు శ్రీలంకపై సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ తో డబ్ల్యూటీసీ పాయింట్ల టేబుల్ మారిపోయింది. తొలి స్థానంలోకి వెళ్లిన సౌతాఫ్రికా.. ఇప్పుడు పాకిస్థాన్ తో జరగబోయే రెండు టెస్టుల్లో ఒకదాంట్లో గెలిచినా ఫైనల్ వెళ్తుంది. డిసెంబర్ 26 నుంచి సౌతాఫ్రికా, పాకిస్థాన్ రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. సఫారీలు ఫస్ట్ ప్లేస్ లోకి వెళ్లడంతో ఆస్ట్రేలియా రెండు, టీమిండియా మూడో స్థానంలోకి పడిపోయాయి. ఈ సిరీస్ ఓటమితో శ్రీలంక మాత్రం ఫైనల్ రేసు నుంచి దాదాపు తప్పుకున్నట్లయింది. సౌతాఫ్రికా ఈ డబ్ల్యూటీసీ సైకిల్లో 10 టెస్టులు ఆడి ఆరు గెలిచి, మూడు ఓడిపోయింది. ఒకటి డ్రా అయింది. 76 పాయింట్లు, 63.33 పర్సెంటేజ్ తో టాప్ లో ఉంది. ఇక ఆస్ట్రేలియా టీమ్ 14 మ్యాచ్ లు ఆడి 9 గెలిచింది. మరో నాలిగింట్లో ఓడగా.. ఒకటి డ్రా అయింది. 102 పాయింట్లు, 60.71 పర్సెంటేజ్ తో రెండో స్థానంలో ఉంది. టీమిండియా విషయానికి వస్తే 16 టెస్టుల్లో 9 గెలిచి, ఆరు ఓడింది. ఒకటి డ్రా అయింది. 110 పాయింట్లు, 57.29 పర్సెంటేజ్‌తో మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ ఉన్నాయి.

## భారతకు టెస్ట్ ఛాంపియన్‌షిప్

# ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం

**- పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయిన టీమిండియా**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన రెండో టెస్టులో భారత జట్టు ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. టీమిండియాను ఆతిథ్య ఆస్ట్రేలియా ఏకంగా పది వికెట్ల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఇక ఈ ఓటమితో ఐసీసీ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి వెళ్లేందుకు భారత జట్టు సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రస్తుతం భారత్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. ఆసీస్ మూడో స్థానం నుంచి మొదటి స్థానానికి ఎగబాకింది. కాగా, ఈ బీజీటీ సిరీస్‌లోని మిగతా మూడు మ్యాచుల్లో ఒక్క మ్యాచ్ ఓడినా టీమిండియా ఫైనల్ బెర్త్‌కి దారి దాదాపు మూసుకుపోయినట్లే. సో.. భారత్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఓటమి లేకుండా ఈ సిరీస్‌ను ముగించాల్సి ఉంటుంది. ఇక ఈ మూడు మ్యాచుల్లో టీమిండియా విజయం సాధిస్తే.. ఇతర జట్ల సమీకరణాలపై ఆధారపడకుండా నేరుగా ఫైనల్‌కి దూసుకెళ్తుంది. ఒకవేళ రెండు మ్యాచులు గెలిచి, ఒకటి డ్రా అయినా కూడా భారత్ ఫైనల్‌కి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కానీ, ప్రస్తుతం దక్షిణాఫ్రికా, శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు ఫలితంపై ఇది ఆధారపడి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంకను సౌతాఫ్రికా ఓడించాల్సి ఉంటుంది. ఒకవేళ భారత్ బీజీటీలో ఒక్క మ్యాచ్ ఓడినా.. ఫైనల్ బెర్త్ కోసం దక్షిణాఫ్రికా వర్సెస్ శ్రీలంక, ఆస్ట్రేలియా వర్సెస్ శ్రీలంక సిరీస్‌ల సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అందుకే పింక్‌బాల్ టెస్టులో ఓటమి తర్వాత




మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ భారత ఆటగాళ్లను ఉద్దేశించి కీలక సూచనలు చేశాడు. ఆటగాళ్లు హెూటల్ రూమ్స్‌లో సమయం వృధా చేయకుండా ఈ రెండు రోజులను (మూడు రోజుల్లోనే రెండో టెస్టు ముగిసిన విషయాన్ని ప్రస్తావిస్తూ..) ప్రాక్టీస్ కోసం వినియోగించుకోవాలని కోరాడు. అప్పుడే మూడో టెస్టులో భారత జట్టు పుంజుకోగలదని లిటిల్ మాస్టర్ అభిప్రాయపడ్డాడు. కాగా, మూడో టెస్టు ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది.




అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీల చెత్త రికార్డు జాబితాలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేరాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత అడిలైడ్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్‌లు ధీమాగా ఉన్నట్లు కనిపించారు. మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందనీ, రోహిత్ శర్మ పునరాగమనంతో జట్టు మంచి ప్రదర్శన కనబరుస్తుందని అందరూ భావించారు.. కానీ, అదేమీ జరగకుండా ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. రెండో టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ ఓటమితో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ పేరిట చెత్త రికార్డును నమోదుచేశాడు. భారత కెప్టెన్ల చెత్త రికార్డు జాబితాలో ఉన్న ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీలో రోహిత్ చేరాడు. అడిలైడ్ ఓవల్‌లో గులాబీ బంతితో ఆడిన మ్యాచ్‌లో భారత్ ఓటమి భారత కెప్టెన్‌గా రోహిత్‌కి వరుసగా నాలుగో టెస్టు ఓటమి. మూడు రోజులలో ఆస్ట్రేలియాతో జరిగిన పింక్-బాల్ టెస్ట్‌లో ఓడిపోవడానికి ముందు 2024 అక్టోబర్-నవంబర్‌లో న్యూజిలాండ్‌పై రోహిత్ కెప్టెన్సీలో భారత్ మూడు బ్యాక్-టు-బ్యాక్ టెస్టులను కోల్పోయింది. వరుసగా నాలుగు టెస్టు మ్యాచ్‌ల్లో ఓడిన ఆరో భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మ చెత్త రికార్డు నమోదుచేశాడు. వరుసగా నాలుగు టెస్టుల్లో ఓడిన తొలి భారత కెప్టెన్ దత్తా గైక్వాడ్. అతని నాయకత్వంలో, 1959లో జూన్ 4 నుండి ఆగస్టు 24 వరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ వరుసగా నాలుగు టెస్టులను కోల్పోయింది. %హీూఖ% పటౌడీ 1967-68 సీజన్‌లో గైక్వాడ్‌తో అవాంఛిత జాబితాలో చేరాడు. పటౌడీ కెప్టెన్సీలో భారత్ ఆరు వరుస టెస్టుల్లో ఓటములను చవిచూసింది. సచిన్ టెండూల్కర్ 1999-2000 సీజన్‌లో భారత కెప్టెన్‌గా వరుసగా ఐదు టెస్టుల్లో టీమ్ ఓడిపోయింది. %మీూ% ధోని కెప్టెన్సీలో భారత్ రెండుసార్లు వరుసగా నాలుగు టెస్టుల్లో ఓడిపోయింది. టెస్టుల్లో భారత్‌కు అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచిన విరాట్ కోహ్లి 2020-21 సీజన్‌లో భారత కెప్టెన్‌గా నాలుగు వరుస పరాజయాలను చవిచూశాడు.

# ధోని, కోహ్లీల చెత్త రికార్డు జాబితాలో చేరిన రోహిత్ శర్మ

# గాయం విషయంలో రోహిత్ శర్మ, షమి మధ్య తీవ్ర వాగ్వాదం!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ షమి మధ్య గొడవ జరిగినట్లు తాజాగా వార్తలు వస్తున్నాయి. న్యూజిలాండ్ తో జరిగిన తొలి టెస్టు సమయంలో బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడెమీలో ఉన్న షమిని రోహిత్ కలిశాడని, ఆ సమయంలో ఇద్దరూ మాటామాటా అనుకున్నట్లు ఆ రిపోర్టు తెలిపింది. రోహిత్ శర్మ, షమి మధ్య సంబంధాలు అంత బాగా లేవని దైనిక్ జాగరన్ రిపోర్టు ఒకటి వెల్లడించింది. న్యూజిలాండ్ తో బెంగళూరులో తొలి టెస్టు ప్రారంభానికి ముందు ఎన్సీఏలో ఉన్న షమిని రోహిత్ కలిశాడు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. షమి పూర్తి ఫిట్ గా లేదని, అతని మోకాలిలో వాపు ఉన్నట్లు చెప్పాడు. దీంతో షమికి కొత్త గాయం అయినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై షమి అసంతృప్తి వ్యక్తం చేశాడు. బెంగళూరు టెస్టులో టీమిండియా ఓడిన తర్వాత మరోసారి షమిని రోహిత్ కలిసిన సందర్భంలో ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగినట్లు దైనిక్ జాగరన్ రిపోర్టు తెలిపింది. “షమి ఎన్సీఏలో ఉన్నప్పుడు రోహిత్ ను కలిశాడు. అయితే తన గాయం పరిస్థితి, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్ కు అందుబాటులో ఉండటంపై మీడియాకు రోహిత్ ఇచ్చిన సమాచారంపై అసంతృప్తిగా ఉన్న షమి అతనితో వాగ్వాదానికి దిగాడు” అని ఎన్సీఏ వర్గాలు వెల్లడించినట్లు ఆ రిపోర్టు తెలిపింది. ఇక తాజాగా ఆస్ట్రేలియా చేతుల్లో రెండో టెస్టులో పది వికెట్లతో ఓడిన తర్వాత కూడా మరోసారి షమిపై రోహిత్ శర్మ స్పందించాడు. “అతని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. ఎందుకంటే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడే సమయంలో షమి మోకాలిలో వాపు కనిపించింది. దీంతో అతడు టెస్టు మ్యాచ్ సంసిద్ధతకు దెబ్బ తగిలింది. మేము చాలా జాగ్రత్తగా ఉండాలనుకుంటున్నాం.అతన్ని తొందరపడి ఇక్కడికి తీసుకురావాలని అనుకోవడం లేదు. చాలా కాలం కావడంతో అతని విషయంలో 100 శాతం కంటే ఎక్కువ కచ్చితత్వం కోసం చూస్తున్నాం. అతనిపై ఒత్తిడి పెంచాలని భావించడం లేదు. కొందరు ప్రొఫెషనల్స్ అతని పరిస్థితిని గమనిస్తున్నారు. ప్రతి మ్యాచ్ చూస్తున్నారు. అతనికి ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి” అని రోహిత్ స్పష్టం చేశాడు. మహ్మద్ షమి తిరిగి వచ్చేది ఎప్పుడన్నదానిపై స్పష్టత లేదు. అతడు ఆస్ట్రేలియాకు వెళ్లడానికి అంతా సిద్ధంగా ఉన్నా ఇప్పటికీ బెంగాల్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతూనే ఉన్నాడు. నేషనల్ క్రికెట్ అకాడెమీ నుంచి పూర్తి క్లియరెన్స్ లభించిన తర్వాతే షమికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఆ లెక్కన మూడో టెస్టుకైతే షమి అందుబాటులో ఉండడు. మెల్‌బోర్న్ లో డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే బాక్సింగ్ డే టెస్టుకు మాత్రం షమి తిరిగి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!



‘గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమ శిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.’ అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. ‘నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం’ అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన ‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

## ఆ పాత్ర చేయడం ఎంతో అదృష్టం



బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం ‘రామాయణ’ నితీశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి భారీ బడ్జెట్‌తో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అపడేట్‌ను రణ్‌బీర్ పంచుకున్నారు. “రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా ఈ చిత్రం విడుదల కానుంది. పార్ట్1లో నా భాగం షూటింగ్ పూర్తి చేశాను. త్వరలోనే పార్ట్2 చిత్రీకరణ కూడా మొదలవుతుంది. ఇలాంటి పాత్రలో నటించడం నాకు కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైంది. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సినిమా ‘రామాయణ” అని అన్నారు. ఇటీవలే ఈ సినిమా గురించి నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీలను తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. 2026 దీపావళికి మొదటి పార్ట్, 2027లో రెండో పార్ట్ విడుదల కానుంది. ఈ చిత్రం గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఫొటోలు షేర్ అవుతూనే ఉన్నాయి. సైలెంట్‌గా చిత్రీకరణను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో తన పాత్ర కోసం రణ్‌బీర్ శిక్షణ తీసుకున్నారు. డైట్ ఫాలో అవుతున్నట్లు తెలిపారు. ఈ సినిమా పూర్తయ్యే వరకే మద్యం మామానేసినట్లు చెప్పారు. ఇక సీత పాత్రలో నటించడం తన అదృష్టమని సాయిపల్లవి చెప్పారు. ఇక ఇందులో రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు సమాచారం.

## ట్రిపుల్‌ఆర్‌పై డాక్యుమెంటరీ






దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి నేటికి 6 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. చిత్రయూనిట్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించింది. ప్రపంచం మొత్తం ఈ సినిమా కీర్తిని చూసింది. ఇప్పుడు లోతులను చూస్తారు అంటూ పేరిటా డాక్యుమెంటరీ చిత్రంను అనౌన్స్ చేసింది. ఇక ఈ డాక్యును డిసెంబర్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ మూవీ డాక్యుమెంటరీ హాక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## తగ్గిన పుష్ప-2 టికెట్ ధరలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ ‘పుష్ప2: ది రూల్’. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ సునామీ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం 3 రోజుల్లో ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబ ట్టింది. అయితే ఈ సినిమా టికెట్ రేట్లకు సంబంధించి మూవీ ప్రేక్షకుల నుంచి నెగిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. బెనిఫిట్ షో టికెట్‌నే రూ.1250గా పెట్టిన చిత్రబృందం విడుదలైన తర్వాత టికెట్ రేట్లను సింగిల్ స్క్రీన్‌లో రూ.350గా.. మల్టీప్లెక్స్‌లో రూ.550గా పెట్టింది. దీంతో సాధారణ ప్రేక్షకులు ఈ సినిమాకు చాలా దూరమయ్యారు. ముఖ్యంగా ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సిని మాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో రూ.1380 అవ్వనుండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.2120లు కానుంది. దీంతో టికెట్ ధరలు మూవీపై చాలా ఎఫెక్ట్ పడ్డాయి. సోషల్ మీడియాలో అయితే టికెట్ ధరలపై సెటైర్లు , ట్రోలింగ్ ఓ రేంజ్ లో జరిగింది. ఈ నేపథ్యంలో పుష్ప నిర్మాతలు దిగొచ్చారు. సోమవారం నుంచి ఈ సినిమా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు వెల్లడించా రు. ఇక తగ్గిన ధరల బట్టి చూసు కుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.200ఉండగా.. మల్టీప్లెక్‌లో రూ.350గా ఉంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. ఇప్పటి వరకు టికెట్ ధరలు చూసి భయపడ్డ ప్రేక్షకులు ఇకపై థియేటర్‌కు వచ్చే అవకాశాలు కనివిన్నన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## అలాంటి ప్రేమ మరొకటి లేదు

### - వైరల్‌గా సమంత పోస్ట్



స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు ‘సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు’ అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్టులు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు ‘సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు’ అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.